17వ వసంతంలోకి సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 10 జనవరి 2024
పేజీలు : 10

## సీఎంను కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 9): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కొడంగల్ పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# లిక్కర్ సిండికేట్ దోపిడి...!



- కేశంపేటలో మద్యం వ్యాపారుల రింగ్
- అధిక ధరలకు మద్యం విక్రయాలు
- హెూల్ సేల్.. రిటైల్ అంటూ నయా దందా
- మండలంలో 300లకు పైగా బెల్టుషాపులు
- ఎస్ఓటి కేసులపై మద్యం వ్యాపారులకు బెల్ట్ షాప్ నిర్వాహకుల అల్టిమేటం
- అధికారుల కనుసన్నల్లోనే నిలువుదోపిడీ..?
- బెల్టు షాపు నిర్వాహకులు ఎస్ఓటి దారులతో అయోమయంలో (అప్పుల పాలు)

కేశంపేట్, మేజర్ న్యూస్ (జనవరి 9):

మద్యం వ్యాపారస్తులా మజాకా... ఈ మండలంలో అయితే మద్యం వ్యాపారులు డబ్బు కోసం బరితెగించేశారు.. టెండర్లలో వైన్ షాప్ లు దక్కించుకున్న వారంతా రింగ్ గా ఏర్పడి యథేచ్ఛగా ప్రజలను నిలువుదోపిడీ చేసేస్తున్నారు. తమ సిండి'కేటు' తెలివితో మండలంలో వందల సంఖ్యలో బెల్టు దుకాణాలను తెరిపించి దందా చేస్తున్నారు. హోల్ సేల్, రిటైల్ అంటూ లిక్కర్ వ్యాపారంలో తమదైన ముద్ర వేస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం కిమ్మనడం లేదు. అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ సిండి'కేటుగాళ్ళు' చేస్తున్న అక్రమ వ్యాపారం. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలో మిగతా 2లో

# వికలాంగులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

- వికలాంగులకు నూతన భవనం 25 లక్షల నిధులతో మంజూరు
- ఉపాధి వ్యాపారులపై దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 09); వికలాంగులు ఆర్థికంగా ఎదిగి ఉన్నత స్థానాలకు చేరాలన్నదే తన అభిమతం అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్, నాదర్ గుల్ లో 25 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన వికలాంగుల భవనాన్ని మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. మిగతా 2లో

## షాహిన్ నగర్‌లో నూతన రేషన్ దుకాణం

### హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి09):

షాహిన్ నగర్ లో రేషన్ దుకాణం ఏర్పాటుతో స్థానిక ప్రజలకు నిత్యవసర సరుకులకు ఏలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు జల్ పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది, రిప్రెసెంటేటివ్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షాహిన్ నగర్ 8వ వార్డులో ప్రభుత్వం తరపున మంజూరైన నూతన రేషన్ దుకాణంను మంగళవారం మున్సిపల్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి షాహినగర్ లో రేషన్ దుకాణం ఏర్పాటుతో వాదియే సాలహిన్, మన్సూర్ కాలనీ, గ్రీన్ సిటీ తదితర కాలనీ ప్రజలకు రేషన్ సరుకులకు కొరత ఉండదని, బాలాపూర్ తదితర ప్రాంతాలకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే వారికి ఊరుట లభించనుందన్నారు. మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చొరవతో రేషన్ దుకాణం ఏర్పాటు చేశామని అన్నారు.షాహిన్ నగర్ లో రేషన్ దుకాణం ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు రేషన్ సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ అఫ్జల్, ఓమార్ భామ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలి





### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబా జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 09): జిల్లా అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో చేపడుతున్న పనుల పురోగతి, ప్రభుత్వ ప్రాధాన్యత పనులపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... స్థానిక అవసరాలు తీర్చే దిశగా పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలన్నారు. ఇప్పటికే పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల ద్వారా చేపడుతున్న పనుల నివేదిక సమర్పించాలని అదేవిధంగా పాలన పరమైన అనుమతులు వచ్చిన పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అత్యవసరంగా చెప్పటాల్సిన పనులు ఏవైనా ఉంటే వాటి ప్రాధాన్యతను బట్టి జాబితాను రూపొందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక అవసరాల నిమిత్తం వినియోగించే దిశగా భూ సేకరణ చేపట్టాలని, అంతర్జాతీయ పాఠశాలలు మంజూరు అవుతున్న నేపథ్యంలో మండల కేంద్రాల్లో 10 ఎకరాల భూసేకరణకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మిగతా 3లో

# లిక్కర్ సిండికేట్ దోపిడి...!










**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో పాల్గొని ముగ్గురు వ్యక్తులు విడివిడిగా మద్యం అమ్మకాలు చేసేందుకు లైసెన్స్‌లు దక్కించుకుని వ్యాపారం ప్రారంభించారు. ఇక ఇక్కడే అసలు కథ ప్రారంభమైంది. సదరు మద్యం షాప్ యజమానులు మద్యం ప్రియులను దోచుకునేందుకు అంతా సిడికేటుగా ఏర్పడి పక్కాగా ప్లాన్ చేశారు.

★హోల్ సేల్ ..రిటైల్ అంటూ..

మూడు మద్యం దుకాణాల్లో గ్రామాల నుండి వచ్చే బెల్టు షాపుల నిర్వాహకులకు కేవలం ఒక మద్యం దుకాణంలోనే మద్యాన్ని విక్రయిస్తారు. అదీ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు మాత్రమే. మిగతా రెండు దుకాణాల్లో బెల్టు షాపుల నిర్వాహకులకు మద్యం అమ్మకాలు చేయరు. ఎందుకంటే అవి రిటైల్ అమ్మకాలు చేసే దుకాణాలని బల్లగుద్ది మరీ చెబుతున్నారు. ఇదిలా ఉండగా కేశంపేట మండలంలో మొత్తం 29 గ్రామ పంచాయితీలు ఉండగా ప్రతి గ్రామంలో పదికి పైగా బెల్టు దుకాణాలు దర్శనమిస్తాయి. ఈ బెల్టు షాపులు నిర్వహించే వారి లిస్ట్ అంతా ఈ మద్యం వ్యాపారుల వద్ద ఉంటుంది. ఒకవేళ బెల్టు షాపుల నిర్వాహకులు ఇతర ప్రాంతాల నుండి మద్యం తెచ్చి విక్రయాలు చేస్తే ఈ సిండికేట్ వ్యాపారులే ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చి కేసులు బుక్ చేయిస్తుంటారు. ఇలా మండలంలోని అన్ని గ్రామాలలో కలసి మొత్తం 300లకు పైగా బెల్టు దుకాణాలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదనే చెప్పవచ్చు. ఇలా ఉన్న బెల్టు షాపులపై నిఘా కోసం ఈ మద్యం సిండికేట్ ఒక టిమ్ నిత్యం చెకింగ్ లకు పంపిస్తూనే ఉంటుందంటే వీరి వ్యాపార తెలివి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

★ఎమ్మార్పీ కంటే ఎక్కువ..

ఇక సిండికేట్ వ్యాపారులు ఇలా దోచుకుంటుంటే బెల్టు షాపుల నిర్వాహకులు మరోలా దండుకుంటున్నారు. బెల్టు షాపుల నిర్వాహకులకు కేవలం క్వార్టర్, ఆఫ్ లను మాత్రమే హోల్ సేల్ దుకాణంలో అమ్ముతారు. అదీ క్వార్టర్ పై రూ.10, ఆఫ్ బాటిల్ పై రూ.20 లను అధికంగా విక్రయిస్తారు. ఇలా ఎమ్మార్పీ ధరకంటే ఎక్కువకు కొనుగోలు చేసిన బెల్టు షాపుల వారు మరో 20 రూపాయలు అదనంగా జోడించి గ్రామాల్లో విక్రయాలు చేసి మందు బాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారు.

★ఎస్ఓటి కేసులపై మద్యం వ్యాపారులకు బెల్ట్ షాప్ నిర్వాహకుల అల్టిమేటం

మండల కేంద్రంలోని సిండికేట్ మద్యం వ్యాపారులు ఏర్పాటు చేసిన హోల్ సేల్ మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధర కన్నా అధికమొత్తానికి కొనుగోలు చేసిన బెల్ట్ షాప్ నిర్వాహకులు గ్రామీణ ప్రాంతాల్లో కిరాణా దుకాణాలు, హోటలల్లో వాటిని అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఎస్ఓటి అధికారులు బెల్ట్ షాప్ లపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. దీంతో బెల్ట్ షాపుల నిర్వాహకులు అంతా కలిసి కేశంపేట మద్యం సిండికేట్ వ్యాపారులకు అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం. బెల్ట్ షాపులకు ఎమ్మార్పి కన్నా ఎక్కువ ధరకు లిక్కర్ విక్రయిస్తూ కేసులు నమోదవుతుంటే చూస్తూ ఊరుకుంటారా..?... ఇలా అయితే మీ వద్దనే మేము ఎందుకు అధిక ధరలకు కొనుగోలు చేయాలని సిండికేట్ మాఫియాను నిలదీసినట్లు సమాచారం.. అయితే బెల్ షాప్ నిర్వాహకులకు సదరు సిండికేట్ వ్యాపారులు రెండు మూడు రోజుల్లో సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

★అంతా అధికారుల కనుసన్నల్లోనే..?

మండలంలో ఇంత బహిరంగంగా విచ్చల విడి అక్రమ దందా కొనసాగుతున్నా అధికారులు నోరు మెదపకుండా ఉన్నారంటే వారి కనుసన్నల్లోనే ఈ తతంగం అంతా కొనసాగుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోపణలకు మన అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి మరి.: కోష మెరువు ఎస్ఓటి దారులతో అప్పుల పాలు అయ్యామని బెల్ట్ షాప్ నిర్వాహకులు వాపోతున్నారు.

# వికలాంగులు ఉన్నత స్థానాలకు ఎదగాలి



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ....వికలాంగులు ఆర్థికంగా ఎదిగి ఉన్నత స్థానాలకు చేరాలన్నదే తన అభిమతం అన్నారు.ఈ భవనాన్ని ఒక గొప్ప ఉద్దేశ్యంతో నిర్మించినట్లు ఇందులో వినూత్న ఆలోచనలు,ఉపాధి గురుంచి చర్చించుకోవాలని అన్నారు. భవనములో లక్ష రూపాయలతో విస్తారాకులు తయారు చేసే యంత్రాన్ని ఇప్పించినట్లు తద్వారా ఉపాధి పొందాలన్నారు. వికలాంగులు ఒక సంఘంగా ఉండి ఉపాధి,వ్యాపారాలపై దృష్టి పెట్టాలన్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు ఎవరు అడగకున్న 4 వేల రూపాయల వరకు పెన్షన్ పెంచారని అన్నారు.,ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎన్నికల్లో హామీ మేరకు పెంచిన వికలాంగుల పెన్షన్లతో పాటు 44 లక్షల మందికి అన్ని రకాల పెన్షన్లు అందించాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు.మూడో సారి గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వికలాంగులు ఒక్క దగ్గర చేరి సమావేశాలు పెట్టుకోవాటానికి ఈ భవనం ఒక వేదికగా మారుతుందన్నారు.నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి స్థానిక కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్లు తోట శ్రీధర్ రెడ్డి,సూర్ణ గంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, బోద్ర మో ని రోహిణి రమేష్ ముదిరాజ్, సొసైటీ సహకార బ్యాంక్ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, కాలనివాసులు వికలాంగులు మహిళలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దైవ సంకల్పంతోనే నర్సాయపల్లికి రామజన్మభూమి అక్షింతలు

**-నర్సాయపల్లిలో వైభవంగా రామజన్మభూమి అక్షింతల ఊరేగింపు, ఇంటింటికి పంపిణీ**

**-భక్తిభావాలు, ఆధ్యాత్మికత పెంపుతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుంది : ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 09): భక్తిభావాలు, ఆధ్యాత్మికత పెంపుతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ అన్నారు. దైవ సంకల్పంతోనే తమ నర్సాయపల్లికి రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌చే స్వామివారి అక్షింతలు అందినట్లు ఆయన పేర్కొన్నారు. అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌చే అందిన రామమందిర అక్షింతలు మంగళవారం నర్సాయపల్లి గ్రామానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా స్థానిక హనుమాన్ ఆలయంలో బిజెవైఎం కార్యవర్గసభ్యులు కడారి రమేష్‌యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రామభక్తులతో కలిసి ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ స్వామివారి అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరిగి రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అక్షింతలను ప్రజలకు పంపిణీ గావించారు. ఈ సందర్భంగా పాండుగౌడ్ మాట్లాడుతూ సమాజంలో మంచిని పెంపొందించే దైవ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు తోడ్పాటునివ్వాలని కోరారు. పవిత్రమైన అయోధ్య రామమందిర అక్షింతలతో తమ గ్రామస్థులంతా శాంతి, సౌభాగ్యాలతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు రెడ్డిరెడ్డి ముత్యపురెడ్డి, చిక్కుడు వెంకటయ్య, బొజ్జ రాజురెడ్డి, రెడ్డిరెడ్డి తిరుపతిరెడ్డి, చలమల్ల సురేందర్‌రెడ్డి, కొత్త రాములుగౌడ్, బొజ్జ శ్రీధర్‌రెడ్డి, మొగుళమోని మల్లేష్, కడారి ప్రవీణ్ యాదవ్, కడారి రాజు, దర్శనం దర్శన్, చిక్కుడు తరుణ్, కడారి అంజయ్యయాదవ్, రెడ్డిరెడ్డి రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



# మల్కాజిగిరి డిసిపి పద్మజను అభినందించిన బిఆర్ఎస్ శ్రేణుల

కాప్రా,మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన పి.వి పద్మజాను మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు అభినందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు బండారి నీలం రెడ్డి, పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, రాజేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఆమెను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శ్రీనివాస కళ్యాణం చిత్రపటాన్ని ఆమెకు బహుకరించారు. గతంలో మల్కాజిగిరి డిఎస్ పి గా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని రామారావు అన్నారు.

# చెంచులంతా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- కడ్తాల్ తహశీల్దార్ షేక్ ముంతాజ్**



కడ్తాల్, మేజర్‌న్యూస్(జనవరి 09):చెంచు తెగకు చెందినవారందరు ప్రభుత్వ పథకాలను సద్వినీయోగం చేసుకోవాలని కడ్తాల్ తహశీల్దార్ షేక్ ముంతాజ్ సూచించారు.కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చెంచు కాలనీలో మంగళవారం ఆదివాసీ, చెంచులతో మండల అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ చెంచుల అభ్యున్నతే లక్ష్యంగా, వారికి మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహాఅభియాన్ (పీఎం–జన్మన్) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు.ఈ సందర్భంగా చెంచు కుటుంబాల ఆర్థిక స్థితి గతులను అధికారులు తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం కింద చెంచులు పొందాల్సిన ప్రయోజనాలు, కనీస సౌకర్యాలపై వారికి ప్రత్యేక కెఎమ్ అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ ఎంపిడిఓ రామకృష్ణ, ఎక్వాయిపల్లి సర్పంచ్ జంగం సుగుణసాయిలు, ఎంపిటిసి ఉమావతిబుగ్గయ్యగౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...**

పారిశ్రామిక రంగాలను నెల నెలకొల్పేందుకు 10 ఎకరాలకు తక్కువ కాకుండా భూముల వివరాలను వారం రోజుల్లోగా రికార్డులతో సహా ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ధరణిలో గల పెండింగ్ లను త్వరితగతిన పూర్తయ్యేలా పనిచేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులు సూచించారు. జాతీయ రహదారులకు, రైల్వే పనులకు సంబంధించి స్థల సేకరణలో జాప్యం వహించకుండా వారం రోజుల్లోగా భూ సేకరణ గావించి నివేదికలు సమర్పించాలన్నారు. జిల్లాలోని ప్రతి శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగుల వివరాలు ఉన్నతాధికారులకు సూచించాలని ఆయన తెలిపారు. జిల్లాలో వ్యవసాయ అభివృద్ధికి ఇక్రిశాట్, అగ్రికల్చరల్ యూనివర్సిటీ అధికారుల సలహాలు, సహకారం తీసుకొని అనువైన పంటలు వేసేందుకు అంచనాల రూపొందించాలని వ్యవసాయ అధికారులు కలెక్టర్ ఆదేశించారు. నియోజకవర్గాల వర్గాలకు సంబంధించిన గురుకుల పాఠశాలలు, కాలేజీలను వారం రోజుల్లోగా సంబంధిత నియోజకవర్గాలకు పరిధిలోకి మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మంజూరైన గురుకుల పాఠశాలకు, కాలేజీలకు వారం రోజుల్లోగా భూముల కేటాయింపు జరగాలని కలెక్టర్ తెలిపారు. మన ఊరు మనబడి కింద చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన సూచించారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల జాబితాలను రూపొందించాలని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. స్టడీ మెటీరియల్, స్నాక్స్ ఇతరత్ర సదుపాయాలు విద్యార్థులకు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ దావకానాల్లో ఆశా వర్కర్లు, సిబ్బంది ఖాళీల జాబితాను రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రుల భవనాలు, కావలసిన వైద్య పరికరాలపై నివేదిక రూపొందించాలన్నారు. ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ జనరేటర్, సదుపాయం కోసం ప్రతిపాదన ఇవ్వాలని కలెక్టర్ వైద్యాధికారికి సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అమిత్ నారాయణ, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కడ ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవోలు విజయ కుమారి, శ్రీనివాసరావు, వివిధ శాఖల ఇంజనీర్ విభాగాల అధికారులు, జిల్లా, మండలాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు నియంత్రణ చర్యలు

- వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి
- శామీర్‌పేట సిఐ నిరంజన్ రెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 09): రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని శామీర్‌పేట సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ ప్రధాన చౌరస్తాలోని రోడ్డు మరలింపు వద్ద సిబ్బందితో కలిసి వరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధానంగా అలియాబాద్ ప్రధాన చౌరస్తా హైవేపై సిద్దిపేట్ వెళ్లే రోడ్డు మార్గంలో వేగం నియంత్రణ కు రెండు వైపుల స్టడ్స్ ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా శామీర్‌పేట అరెంజ్బాల్ చౌరస్తా, నల్సార్ యూనివర్శిటి వెళ్లే రోడ్డు మార్గం, మజీద్ పూర్ చౌరస్తా వద్ద నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ఈ ప్రమాదాలను నియంత్రించడానికి స్పీడ్ బ్రేకర్లు (స్టడ్స్) ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హైవే పెట్రోలింగ్ శామీర్‌పేట పోలీస్ స్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రమాదాలను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ప్రజలు, వాహనదారులు నియమ నిబంధనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట, హైవే పెట్రోలింగ్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు నిరుపేదలకు అండగా నిలవాలి

– శ్రీ రాజమాత ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ రెడ్డి



నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఉదయ్ కుమార్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 09) : ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో నిరుపేదలకు అండగా నిలవాలని శ్రీ రాజమాత ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ రెడ్డి కోరారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలోని వీకర్ సెక్షన్ కాలనీలోని 60మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చలి తీవ్రంగా ఉండడంతో నగరంలో ఇతర ప్రాంతాలలో నిరుపేదలు, అనాథలు, వృద్దులు, లేప్రోసి కుటుంబికులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి దశల వారిగా దాదాపు వెయ్యికి పైగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. శ్రీ రాజమాత ఫౌండేషన్ ఎంతో మంది పేదలకు, అనాథలకు అండగా నిలుస్తుందని అన్నారు. ఫౌండేషన్ ద్వారా మరింత మందికి అండగా నిలవడాని దాతల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరు సహయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్ రెడ్డి, టీం సభ్యులు కుమార్, అనూష, ప్రవళిక, శ్రీజ, స్నేహ, శ్రీనివాస్ రెడ్డి, తేజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి

- ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి
- 9వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన మాధవరెడ్డి



అధికారులు, స్థానికులతో కలిసి మరమ్మత్తు పనులను పరిశీలిస్తున్న వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 09):

వార్డులోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న 9వ వార్డు పరిధిలోని ఈడబ్ల్యూఎస్ కాలనీలో పలు చోట్ల చేపట్టిన సీసీ రోడ్డు మరమ్మత్తు పనులను మంగళవారం ఆయన అధికారులు, స్థానికులతో పరిశీలించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యతతో పనులు జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు దంతాల వెంకటయ్య, ఈడబ్ల్యూఎస్ కాలనీ మైనార్టీ అధ్యక్షులు నజీర్, మేడ్చల్ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు సిరాజ్, వీరేశ్‌గుప్త, సుబ్బారావు, లక్ష్మయ్య, నర్రా పోచయ్య, ప్రశాంత్‌గౌడ్, యువ నాయకులు పలుగుల ప్రణయ్‌రెడ్డి, వర్క్ ఇన్స్‌పెక్టర్ సన్నీ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

★ వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ప్రజలకు అవగాహన



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 09): వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంసి పల్లి మండల వైస్ ఎంపిపి మంద శ్రీనివాన్ రెడ్డి అన్నారు. మంగళ వారం మూడు చింతలపల్లి మండలం కొల్తూర్, నారాయణపూర్ లో వికిసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వీడియోల తో పథకాల గూర్చి ప్రదర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ద్వార ప్రజలకు చేరుతున్న పథకాలను వీడియో రూపంలో చూపించడం జరిగిందన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల ద్వార తయారుచేసిన పదార్థాలను ఎగ్జిబిషన్లో ప్రదర్శించారు. ప్రజలు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలను తెలుసుకొని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు నల్ల శిల్పాయాదగిరి, రాంచెందర్, వార్డు సభ్యులు, ఏవో కృష్ణవేణి, అంగన్వాడి టీచర్లు కృష్ణవేణి, గంగ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అప్పాయిపల్లి రేషన్ డీలర్‌పై తహసీల్దార్‌కు ఫిర్యాదు



కొడంగల్‌లో తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న అప్పాయిపల్లి గ్రామస్థులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 9): కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన చౌకధరల దుకాణ డీలర్ కిషన్‌సింగ్‌పై గ్రామస్థులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్‌కు గ్రామస్థులు బందెయ్యగౌడ్, కాశప్ప, రసూల్, కిష్టప్ప, లక్ష్మప్ప, నాగేశ్, వెంకటప్ప, రఫీ, వెంకటప్ప, రాములు, బాలప్ప, కాశ్యనాయక్, జీ.కాశప్ప, మౌలన్‌సాబ్, గోకుల్‌సింగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రాజ్ తదితరులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డుల వివరాలు తదితర వాటిపై వివరాలు అడిగితే ఇవ్వడం లేదని ఆరోపించారు. సదరు రేషన్ డీలర్‌పై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని వాపోయారు. అప్పాయిపల్లి రేషన్ దుకాణానికి సంబంధించిన పూర్తి వివరాలను ఇవ్వాలని వారు కోరారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోండి

**ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 09): ఆదర్శ పాఠశాలలో 2024 –25 విద్యా సంవత్సరంలో 6 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశం పొందడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.6 నుండి 10 తరగతి ప్రవేశానికి జనవరి 12 నుండి ఫిబ్రవరి 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.అదేవిధంగా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 1నా విద్యార్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.ఏప్రిల్ 7న 6వ తరగతికి ఉదయం 10 నుంచి 12 గంటల వరకు,7వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు 2 గంటల నుండి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారుమిగతా సమాచారం కోసం

http// telangana.cgg.gov.in

సందర్శించి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ధ్వంసానికి గురైె పాపన్నగౌడ్ విగ్రహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే సంఘవిద్రోహశక్తుల పట్ల ప్రభుత్వం కఠిన వైఖరి : ఎమ్మెల్యే





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 09): మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలో ఈనెల 6న అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగుల చేతిలో ధ్వంసానికి గురైన బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ విగ్రహాన్ని మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా గౌడ సంఘం నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన పాపన్నగౌడ్ విగ్రహాన్ని పరిశీలించి ఘటనకు సంబంధించి గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్‌తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘ విద్రోహచర్యలకు పాల్పడేవారు ఎంతటి వారైనా వారికి ప్రభుత్వం ఉపేక్షించబోదని, అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మహనీయులు, జాతినేతల చరిత్రను బావి తరాలకు తెలిసే విధంగా వారి విగ్రహాలను నెలకొల్పడం జరుగుతుందని,.అలాంటి విగ్రహాలను అల్లరిమూకలు ధ్వంసం చేస్తే ప్రభుత్వం, పోలీసుశాఖ చూస్తూ ఊరుకోదన్నారు. సంఘవిద్రోహ చర్యలకు పాల్పడేవారికి శిక్షలే కాకుండా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీసులకు సూచించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో చోటుచేసుకోకుండ ప్రభుత్వపరంగా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కసిరెడ్డి భరోసానిచ్చారు. ధ్వంసమైన సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాన్ని పరిశీలించిన వారిలో ఎమ్మెలే కసిరెడ్డి వెంట సుద్ధపల్లి సర్పంచ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, అవురుపల్లి సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ సర్పంచ్ గౌని నారాయణగౌడ్, మాడ్గుల ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, సింగిల్‌విండో డైరెక్టర్లు బాలమోని వెంకటయ్యగౌడ్, బొజ్జ జక్పాల్‌రెడ్డి, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సురిగి దుర్గయ్యగౌడ్, గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్, ప్రధాన కార్యదర్శి గౌని అరవింద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సూధిని శ్రీనివాసరెడ్డి, వడ్డేపల్లి నవీన్‌గౌడ్, పల్లె జంగయ్యగౌడ్, ఉడుతల యాదయ్య గౌడ్, అలువాల వెంకటయ్యగౌడ్, బాలమోని కృష్ణయ్యగౌడ్, గజ్జె కృష్ణగౌడ్, బాలమోని మల్లేష్‌గౌడ్, జెల్ల రమేష్‌గౌడ్ తదితరులున్నారు.

# నేడు మణికొండలో ముగ్గుల పోటీలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 09): సంక్రాంతి సంబురాలలో భాగంగా మనికొండ మున్సిపల్‌లోని ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని మణికొండ మున్సిపల్ బిఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు, కృషి పౌండేషన్ వ్యవస్థాపకురాలు రూపారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ సంక్రాంతి సంబురాల సందర్భంగా మల్లన్న టెంపుల్, మణికొండ మర్రిచెట్టు, లక్ష్మి నగర్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలిచిన వారికి ప్రథమ, ద్వితియ, తృతియ బహుమతులు ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరు ముగ్గుల పోటీల్లో పాల్గొనాలని ఆమె తెలిపారు.

# పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 9) : ప్రభుత్వ బడుల్లో మెరుగైన ఫలితాలు రాబట్టడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో అక్బర్ అన్నారు. మంగళవారం చేవెళ్లలో పీఆర్టీయూ తెలంగాణ నూతన సంవత్సర కాలమానిని ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మల్గారి రమణారెడ్డి, సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు సత్తయ్యగౌడ్, వినోద్‌కుమార్, ఉపాధ్యాయులు మెహరున్నీసా, శ్రీనివాస్, పురందాస్, జానర్దన్‌రెడ్డి, కృష్ణగౌడ్, జయకృష్ణ, శివకుమార్, రాంచంద్రయ్య తదితరులు ఉన్నారు.

# పట్టణంలో మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 9 :) ఆమనగల్ మండల పరిషత్ ప్రాంగణంలో ఉత్తమ పార్లమెంట్ అవార్డు గ్రహీత కల్వకుర్తి ముద్దుబిడ్డ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆమనగల్ మండల పరిషత్ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి కోరారు. మంగళవారం అమనగల్లు మండల సర్వసభ్య సమావేశంలో అనంతరెడ్డి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేయాలని సభ్యులను కోరారు. అదేవిధంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎంపీ రాములుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఈ సర్వసభ్య సమావేశంలో అనంత రెడ్డి తీర్మానం చేయాలని కోరగా సమావేశంలో పాల్గొన్న మిగతా ఎంపీటీసీలు సభ్యులు అందరు కలిసి తీర్మాణాన్ని ఆమోదించరు.

# ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 9 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆమనగల్లు మండల పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యుత్తు బకాయిలను మాఫీ చేసి ఇప్పటినుంచి ఉచిత విద్యుత్తును సరఫరా చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు పూజారి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి చందర్, గౌరవ అధ్యక్షులు మహమూద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాలుర ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ పాండు, జిల్లా కార్యదర్శి పద్మజ రాణి, సీనియర్ సభ్యులు ప్రకాష్ గౌడ్, మమత, విజయమ్మ, షహవార్, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

- ఆగస్టు 31 వరకు 17 సం. మించరాదు
- ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రెండు సం. మినహాయింపు
- దరఖాస్తు రుసుము 200 రూ
- చివరి తేదీ 15 జనవరి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి



యాచారం మేజర్ న్యూస్ (జనవరి 09): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా లయాల సంస్థ హైదరాబాద్ వారు 2024-25 విద్యా సంవత్సరానికి, రాష్ట్రంలో గల 39 ప్రతిభ కళాశాలల్లో (సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ కళాశాలలు), బాలురు మరియు బాలికలకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశముల కొరకై ఎంపిసి, బైపిసి, సిఇసి మరియు ఎంఈసి గ్రూపులలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కూకుంట్ల యాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. దరఖాస్తు చేసే అభ్యర్థి31 ఆగస్టు 2024 నాటికి 17 సంవత్సరాల వయస్సు మించి ఉండరాదు. ఎస్సీ ఎస్టీ విద్యార్థిని విద్యార్థులకు వయస్సులో రెండు సంవత్సరాల మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష దరఖాస్తు రుసుము 200 రూపాయలు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 15 జనవరి 2024. ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తులు తీసుకుంటారు. దరఖాస్తు చేసుకోవడానికి సందర్శించవలసిన వెబ్ సైట్: www.tswreis.ac.in లేదా https://tsswreissjc.cgg.gov.in ఈ ప్రవేశ పరీక్ష రెండు విడుతలలో నిర్వహించబడును. మొదటి విడుత ప్రవేశ పరీక్ష 4 ఫిబ్రవరి 2024 మరియు రెండవ విడత ప్రవేశ పరీక్ష 25 ఫిబ్రవరి 2024 వ తేదీన నిర్వహించబడును. ప్రతిభా కళాశాలల్లోని ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉంటాయని, కార్పొరేట్ కళాశాలకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని మరియు ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులకు ఐఐటి, నీట్, క్లాట్ తదితర పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తారని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల-శంషాబాద్ ప్రిన్సిపాల్ కూకుట్ల యాదయ్య తెలియ జేశారు.

# ఆర్కపల్లి నుండి సాగర్ రోడ్డులో వాగుపై వంతెన నిర్మించాలి

- వాగుపై వంతెన లేక వర్షాకాలంలో తమ పొలాలకు చేరుకోవడానికి ఆర్కపల్లి రైతులు, కూలీలకు తీవ్ర ఇబ్బందులు
- ఆర్కపల్లి నుండి రమణంపల్లి మీదుగా సాగర్‌హైవేకు కేవలం 3కిలోమీటర్ల దూరానికి వర్షాకాలంలో 15కిలోమీటర్ల దూరభారంతో ప్రజల అవస్థలు
- వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి గ్రామ సర్పంచ్ ఏర్పుల వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 09): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామం నుండి రమణంపల్లి మీదుగా నాగార్జునసాగర్ - హైద్రాబాద్ జాతీయ రహదారికి అను సంధానంగా ఏర్పాటుచేసిన రోడ్డులో వాగుపై వంతెన లేక గ్రామస్థులు, రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య తెలిపారు. ఆర్కపల్లికి చెందిన సుమారు 100 మందికి పైగా రైతు కుటుంబాలు గ్రామం నుండి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో సాగర్‌హైవే పక్కన ఉన్న తమ పంటపొలాలకు చేరుకోవడానికి వాగులో వంతెన లేకపోవడంతో వరదనీటి ఉధృతి మూలంగా ఆశిరెడ్డిపల్లి, సుద్ధపల్లి, వింజమూరు మీదుగా 15 కిలోమీటర్ల దూరభారంతో పంటపొలాలకు చేరుకోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్కపల్లి నుండి సాగర్ హైవేకు నిర్మించిన రోడ్డులోని వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు సర్పంచ్ జంగయ్య తెలిపారు. తన వినతిపై స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెంటనే మాడ్గుల పంచాయతిరాజ్ శాఖ సహాయ ఇంజనీర్‌కు ఫోన్‌చేసి వంతెన నిర్మాణానికి ప్రతిపాధనలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు సర్పంచ్ తెలిపారు. తమ గ్రామస్థుల ఇబ్బం దులను వివరించిన వెంటనే వాగుపై వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే కసిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచ్ ఏర్పుల పేర్కొన్నారు.

# మల్కాజిగిరి ఎం.పీ టికెట్ స్థానికులకే కేటాయించాలి

### స్థానిక పార్లమెంట్ బిజెపి నాయకుల డిమాండ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 09)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని...దేశంలోనే అతిపెద్ద మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ సీటు ను ఇతర జిల్లాలకు చెందిన నాయకులకు కాకుండా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని స్థానిక నాయకులకే కేటాయించాలని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు కొంపల్లి మోహన్ రెడ్డి... మేడ్చల్ జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి,రూరల్ బీజేపీ అధ్యక్షుడు విక్రం రెడ్డి,రంగారెడ్డి జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షుడు సామ రంగా రెడ్డి,మేడ్చల్ అసెంబ్లీ అభ్యర్థి సుదర్శన్ రెడ్డిలతో కలిసి రాష్ట్ర, జాతీయ పార్టీ నాలకులను కోరారు. మంగళ వారం మేడ్చల్ నియోజకవర్గం దమ్మాయిగూడ మునిసిపల్ పరిధిలోని తిరుమల గార్డెన్ లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పార్టీ నాయకులతో కలిసి, కొంపల్లి మోహన్ రెడ్డి,సామ రంగారెడ్డి లు మేడ్చల్ జిల్లా విలేకరులతో మాట్లాడుతూ...గత అనేక ఏళ్లుగా స్థానిక నాయకులు పార్టీకి చేస్తున్న సేవలను కూడా గుర్తించాలని పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులకు సూచించారు. మల్కాజిగిరి పార్లమెంట్ సీటును స్థానికులకు కాకుండా స్థానికేతరులకు కేటాయిస్తే స్థానికులను అవమాన పర్చినట్టు అవుతుందని, ఫలితంగా పార్టీకి నష్టం జరుగుతుందని ఆయన రాష్ట్ర నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఇతర జిల్లాల నాయకులకు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం సీటును ఇవ్వ వద్దని ఆయన పార్టీ నాయకత్వాన్ని కోరారు.

**స్థానిక నాయకులకే ప్రాధాన్యత ఇవ్వాలిః విక్రం రెడ్డి**

:..మల్కాజగిరి పార్లమెంట్ నియోజకవర్గం సీటు కేటాయింపులో స్థానికులకు ప్రాధాన్యత నివ్వాలని మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పట్లోళ్ళ విక్రమ్ రెడ్డి పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. నియోజక వర్గంలో పార్టీ నిర్మాణాత్మకంగా పటిష్టంగా ఉందని, అలాగే సమర్థవంతమైన నాయకత్వం కూడా ఉందని, కష్టపడి పనిచేసే కార్యకర్తలు కూడా ఉన్నారని అందువల్ల పార్లమెంట్ సీటును స్థానికులకే ఇవ్వాలని కోరారు.

**స్థానికులు ప్రతిభావంతులున్నారు:**

బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు హరీష్ రెడ్డి మాట్లాడుతూ, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం రాష్ట్రంలోనే అతి పెద్దదని, ఈ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాలలో దాదాపు 40 లక్షల ఓటర్లు ఉన్నారన్నారు. ఇది హైదరాబాద్ మహానగరాన్ని సైతం ప్రభావితం చేస్తుందని, పార్టీకి కూడా పటిష్ఠవంతమైన నాయకులు ఉన్నారని అందువల్ల స్థానిక నాయకులకే పార్లమెంట్ సీటును ను కేటాయిస్తే, అభ్యర్థి విజయానికి కలిసి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల రెడ్డి,రూరల్ జిల్లా కార్యదర్శి రవీందర్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ మెడికల్ యూనిట్‌లో ఉద్యోగ అవకాశాలు

- జిల్లా వైద్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 09)ః జిల్లాలో ప్రధాన మంత్రి జనతి ఆదివాసి న్యాయ మహా అభియాన్‌లో భాగంగా కొత్తగా ఏర్పాటు చేయబడుతున్న మొబైల్ మెడికల్ యూనిట్ లో కింది పోస్టులను వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిలో నియామకాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల11న గురువారం అర్హత గల అభ్యర్థులు అన్ని ఓర్జినల్ సర్టిఫికేట్ లతో కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో ఉదయం.10.30 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఇంటర్వ్యూ లకు హాజరు కాగలరు.

**పోస్టుల వివరములు:**

1. వైద్యాధికారి ( Medical Officer)---1
   – రోస్టర్ ప్రకారం ఎస్‌సి మహిళా అభ్యర్థులు అర్హులు
2. స్టాఫ్ నర్స్ ----1
   రోస్టర్ ప్రకారం ఎస్సీ అభ్యర్థులు అర్హులు
3. లాబ్ టెక్నీషియన్ ----1
   రోస్టర్ ప్రకారం ఓపెన్ కేటగిరీలో మహిళా అభ్యర్థులు అర్హులు
4. పారామెడికల్ అసిస్టెంట్--1
   మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక

**విద్యార్హతలు:**

**1.వైద్యాధికారి:** ఎంబీబీఎస్ మరియు 06 నెలల సొనలజీ కోర్స్ సర్టిఫికేట్ మరియు టి. ఎస్.కౌన్సిల్ రిజిస్ట్రేషన్.
**2. స్టాఫ్ నర్స్ :-** జీ . ఎన్.ఎం. కోర్సు – టి ఎస్ పారామెడికల్ బోర్డ్ రిజిస్ట్రేషన్.
**3. లాబ్ టెక్నీషియన్:-** బి.ఎస్.సి ఎం.ఎల్.టి.
లేదా డి.ఎం.ఎల్.టి. తో పాటు 2 సంవత్సరాల ల్యాబ్ అనుభవము.
**4. పారా మెడికల్ కం అసిస్టెంట్ :-** ఇంటర్మీడియేట్.

ఇతర వివరాలకు నోటిఫికేషన్, అప్లికేషన్ వివరాలు జిల్లా యొక్క అధికారిక వెబ్సైట్ vikarabad.telangana.gov.in నందు ఉందని తెలిపారు.

# శ్రీ గాయత్రి పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు



పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ఎస్సై భరత్‌రెడ్డి

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 9): స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను కొడంగల్ పట్టణంలోని శ్రీ గాయత్రి పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా పాఠశాలకు చెందిన విద్యార్థులతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, దేశభక్తి గీతాలు తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అంతకు ముందు కొడంగల్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, ఎస్సై భరత్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ మోటివేషనల్ వక్త, జాతీయ విద్యారత్న అవార్డు గ్రహిత జాగిరి జగదీశ్ మాట్లాడుతూ స్వామివివేకానంద జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. దేశ ప్రాముఖ్యతను ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మేధావి, మహానీయుడు స్వామివివేకానంద అని



కొనియాడారు. దేశభవిష్యత్తు యువత చేతిలో ఉందని, దేశ ఔన్నత్యాన్ని కాపాడటంతో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో విద్యను అభ్యసించాలని, చదువు పట్ల ఏకాగ్రత కనబర్చాలని తెలిపారు. పరిపూర్ణ ఏకాగ్రత, పట్టుదల, ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను చేరుకొని పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీ గాయత్రీ పాఠశాల కరస్పాండెంట్ రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త జిల్లాలఏర్పాటు శాస్త్రీయంగా చేయాలి

- ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా మళ్లీ అలకేషన్ చేయాలి
- టీఎస్ యుటిఎఫ్ సూచన



సల్బతాపూర్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్డులను అందజేస్తున్న వెంకటరత్నం

కోటపల్లి, ( బంటారం),మేజర్ న్యూస్ (జనవరి 09)ః కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలను పునర్వ్యవస్థీకరణ చేయాలని యోచిస్తున్న సందర్భంగా జిల్లాలను శాస్త్రీయతను పాటించడంతోపాటు స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయుల స్థానికత ఆధారంగా తిరిగి కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( టీఎస్ యుటిఎఫ్) వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం అభిప్రాయపడ్డారు. మంగళవారం బంటారం మండలంలోని సల్బత్తాపూర్, మద్వాపూర్, నాగ్వరం, రొంపల్లి, బంటారం, తొర్మామిడి మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలలోసంఘ సభ్యత్వన్ని పాఠశాలల్లో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన జిల్లాల వల్ల అనేక మంది ఉపాధ్యాయులు స్థానికతను కోల్పోయి కుటుంబాలకు దూరమై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి స్థానికత ఆధారంగా వారిని సొంత ప్రాంతాలకు బదిలీ చేసేలా అందుకు స్థానికతను ప్రామాణికంగా తీసుకొని తిరిగి ఆలకేషన్ చేయాలని,ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బంట్వా రం మండల అధ్యక్షులు సి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రవి, జహంగీర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కారల్ బ్యాడ్మింటన్ రెండవ వార్షికోత్సవం



బహుమతులు అందజేస్తున్న మేయర్, కార్పోరేటర్...

మేడిపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 09)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరే షన్ మేడిపల్లి 25వ డివిజన్‌లో సాయి హిల్స్ కాలనీలో కారల్ బ్యాడ్మింటన్ అకాడమీ అద్వర్యంలో నిర్వహించిన రెండవ వార్షికోత్సవం టోర్నమెంట్ అత్యంత ఆసక్తిగా కొనసాగింది. అకాడమీ రెండో వార్షికోత్సవం సందర్భముగా నిర్వహించిన పురుషుల డబుల్స్‌లో రెండు టోర్నమెంట్లు నిర్వహించారు.

**ప్రొఫెషనల్ టోర్నమెంట్ విజేతలు:** రమేష్ గిరీష్
**రన్నర్స్:** సంతోష్ మరియు శ్రీదర్
**బెస్ట్ ప్లేయర్స్:** తేజవర్ధన్ రెడ్డి, అనీష్ రెడ్డి
**అడ్వాన్స్‌డ్ టోర్నమెంట్ విజేతలు:** శోబన్ బాబు – శశాంక్
**రన్నర్స్:** సూరజ్ – శ్రీకాంత్

విజేతలుగా నిలిచిన వారికి మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డిలతో పాటు కారల్ హెడ్ కోచ్ షాలిని బహుమతులు అందజేశారు. అనంతరం కారల్ నిర్వాహకులు మధుసూధన్ మాట్లాడుతూ...
ఫిట్‌నెస్ అనేది మన రోజువారీ జీవితంలో ముఖ్యమైనదని మన ఆరోగ్యం మరియు రోగనిరోధక వ్యవస్థ చెక్కుచెదరకుండా ఉండేలా చూసుకోవడానికి 40 నిమిషాల నుండి ఒక గంట వరకు శారీరక శ్రమ చేయాలన్నారు. శారీరక దృఢత్వాన్ని ప్రారంభించడానికి బ్యాడ్మింటన్ ఒక అద్భుతమైన గేమ్ అని అన్నారు.

# రామజన్మభూమి అక్షింతల పట్ల భక్తిచాటుకున్న బ్రాహ్మణపల్లి గ్రామస్థులు

సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య గీత దంపతులచే అక్షింతలను గ్రామంలో ఊరేగింపు

అక్షింతలకు ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో సర్పంచ్, నాయకుల ప్రత్యేక పూజలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 09): అయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారిచే మంగళవారం మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి రామమందిర అక్షింతలు అందాయి. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, భక్తులతో కలిసి గ్రామ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య సతీసమేతంగా స్వామివారి అక్షింతలకు ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళల మంగళహారతులు, బ్యాండు వాయిద్యాల మధ్య స్వామివారి అక్షింతలను తన సతీమణి పులికంటి గీత, వార్డుసభ్యులు కేశమోని ఆంజనేయులు గౌడ్, కోరుకోరు తిరుపతయ్య, మాజీ ఉపసర్పంచ్‌లు నారకట్ల వెంకటయ్యయాదవ్, జెల్ల లక్ష్మయ్యగౌడ్, కాంగ్రెస్ , బిజెపి నాయకులు, భక్తులతో కలిసి గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిన అక్షింతలను శనివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థులంతా ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకొని రామ జన్మ భూమి అక్షింతలు పొందాలని కోరారు. ఈ కార్య క్రమంలో ప్రసన్నాంజనేయస్వామి ఆలయకమిటి చైర్మన్ కుకుడాల రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చలమల్ల ఇంద్రారెడ్డి, జెల్ల చంద్రయ్యగౌడ్, జెల్ల కొండల్‌గౌడ్, జెల్ల రమేష్‌గౌడ్, కేశమోని యాదయ్యగౌడ్, బిజెపి నాయకులు రాజమోని అనిల్‌యాదవ్, గోరటి వెంకన్న, కోరుకోరు దయాకర్, రామభక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తులు టిఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో డాటా ఎంట్రీ పరిశీలించిన అధికారులు



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 09); నగరపాలక సంస్థ ఎం ఎం సి లోని అభయ హస్తం ప్రజాపాలన దరఖాస్తులు టి ఆర్ ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో కంప్యుటరీకరణ డాటా ఎంట్రీ పరిశ్రమల శాఖ అధికారి తో పాటు పలువురు పరిశీలించిన అధికారులు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టి ఆర్ ఆర్ పాలిటెక్నిక్ ఇంజనీర్ కళాశాల లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ ల అభయ హస్తం ప్రజాపాలన దరఖాస్తులు రెండో రోజు న కంప్యూటరీకరణ డాటా ఎంట్రీ లను పరిశీలించడం పరిశ్రమల శాఖ, ప్రజా పాలన ప్రత్యేకాధికారి రాజేశ్వర్ రెడ్డి, ఆర్డిఓ సూరజ్ కుమార్ మిర్పేట్ కమిషనర్ వాణి రెడ్డి తో పాటు పలువురు అధికారులు మంగళవారం పరిశీలించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లకు కంప్యుటరీకరణ లో తగు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ మేష్మ, శంకర్ సింగ్, మేనేజర్ ఎన్ వెంకట్ రెడ్డి, రెవిన్యూ అధికారి అంజన్ రెడ్డి, ప్రజాపాలన సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇంచార్జ్ దీపక్ దాస్ మున్షీకి శుభాకాంక్షలు తెలిపిన అంకం శ్రీనివాస్,మస్న రవికుమార్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి09):తెలంగాణ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన దీపక్ దాస్ మున్షి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ చేనేత విభాగం జనరల్ సెక్రెటరీ అంకం శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కాంగ్రెస్ తోనే తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందని గ్రహించే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారన్నారు.కుటుంబ పాలనతో తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మచ్చ వరలక్ష్మి, ఆల్లే పాండురంగ, ఏలి నరేందర్, నర్సింగ్,మసన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తాడిపర్తి తమ్మెలోని గుడాలో డ్రోన్ స్ప్రేపై అవగాహన

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ కుమార్



యాచారం మేజర్ న్యూస్ (జనవరి 09): మండల పరిధిలో తాడిపర్తి. తమలోని గు డ ల లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు యాచారం శాఖ ఆధ్వర్యంలో వికాసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ భారతదేశ వ్యవసాయం. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీని కేంద్ర ప్రభుత్వం ప్రాముఖ్యతని ఇస్తుందన్నారు. ఇలాంటి మిషన్లకు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రైతులకు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. పంట ఆరోగ్యాన్ని ట్రాక్ చేయడానికి మల్టీ సెక్టర్ చిత్రాలను రూపొందించడంలో సహాయపడుతుందన్నారు. డ్రోన్లు కేవలం మొత్తం పనితీరును మార్చడానికి భారతీయ వ్యవసాయానికి తోడ్పడుతుందని అన్నారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్డు రహదారిలో గుంతా ...

## -ప్రమాదాలకు గురి కావాల్సిందేనా...? -మీర్ పేట 27వ డివిజన్ కాలనీవాసులు



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 09); మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్లో పోలీస్ స్టేషన్ కు వెళ్ళే దారి ముందు ప్రధాన రోడ్డు రహదారిలో పెద్ద గుంత. పక్కన ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడ ఉంది. కానీ ఇటీవల ఈ రహదారి ప్రధాన దారిలో పెద్ద గుంత ఏర్పడి అనేక మంది ప్రయాణికులు ప్రమాదాలకు గురి అవుతున్నట్లు స్థానికులు గుసగుసలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగా ఈ పోలీస్ స్టేషన్ 27వ వార్డులో ఉండడం భారతీయ జనతా పార్టీ కార్యాలయం కూడా ఇదే రహదారిలో ఉండడంతో ఇక్కడ కార్పొరేటర్ బిక్షపతి చారి ఈ రహదారిని పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు గురి అవుతుంది. తక్షణమే ఇక్కడ ఉన్న పెద్ద గుంత ను పూడ్చి వేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. యూటర్న్ కూడా పక్కనే ఉండడం వల్ల రాకపోకలకు ఆటంకం కలుగుతుంది.ప్రధాన రహదారిపై గుంతలను స్థానిక కార్పొరేటర్ పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు.

# గుర్తుతెలియని మహిళా శవం లభ్యం



ఆదిభట్ల,మేజర్ న్యూస్ (జనవరి 9): కుళ్ళిన గుర్తుతెలియని మహిళా శవం లభ్యమైన సంఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. సుమారు 40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని ఓ మహిళ శవం లభ్యమైన సంఘటన మంగళపల్లి గ్రామ సమీపంలో శిథిలావస్త ఇంట్లో అనుమానాస్పదంతో గ్రామస్తులకు కనిపించడంతో తక్షణమే పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృాఎతికి గల కారణాలు పరిశీలించినట్లు తెలిపారు. మృాఎతురాలివి ఎలాంటి ఆనవాళ్లు లభించకపోవడంతో వెంటనే మృాఎతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి గుర్తు తెలియని శవంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ పేర్కొన్నారు.

# శ్రీరాముల వారి అక్షింతలు పంపిణీ....



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 09)ః ఈ నెల 22వ తేదిన అయోధ్య రామయ్య విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముల వారి అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి కె.నరసయ్యచారి డి. శ్రీనివాసులు, సురేష్‌రెడ్డి, బాలరాజ్‌గౌడ్, ఆంజనేయులు, ధనుంజయులు, సత్యనారాయణ, వెంకటేశ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# చౌకధర దుకాణాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 9 : ఆమనగల్లు మున్సిపాలిటీలోని 8వ వార్డు సంకటోనిపల్లిలో మాధవి–మహేష్ లకు కోత్తగా మంజూరైన రేషన్ షాపును మంగళవారం కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య ప్రారంభించారు. గ్రామంలో కోత్త రేషన్ షాపు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు మరింత మెరుగైన సేవలు లభిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ రాధమ్మవెంకటయ్య కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీపాల్, ధనుంజయ్య, అనంత రాములు, యాదగిరి, కిష్టయ్య, దేవరశెట్టి మహేష్, కమటం రవి, నిరంజన్, శివ, యాదయ్య, దార్ల నరేష్, భాస్కర్, గంగిశెట్టి వెంకటయ్య, లక్ష్మమ్మ, జంగయ్య, యాదిగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో

# శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడండి



● పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్

● తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేత

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 09)ః శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఘనపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 125 సర్వే నంబర్ శిఖం భూమిగా రెవెన్యూ రికార్డులో పొందుపరిచి ఉంది గతంలో ఎమ్మార్వో కలెక్టర్ కూడా కలవడం జరిగింది కానీ కొందరు కబ్జాదారులు ఆక్రమించారు. ప్రభుత్వ భూమి సంబంధించిన ఎవరు ఆక్రమించిన వారి నుండి కబ్జా భూమిని విడిపించి ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్, ఇతర ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని ఆయన పేర్కొన్నారు. లేని పక్షంలో స్థానిక అధికారులనైన ప్రజాప్రతినిధులైన అడ్డుకుంటాం అని హెచ్చరించారు.

## పెద్దెముల్ మండల స్థాయి క్రీడా పోటీలు

● మట్టిలో మాణిఖ్యాలను వెలికి తీసేందుకే పోటీలు

● పార్టీలకు అతీతంగా క్రీడా పోటీలను విజయవంతం చేయండి ● జడ్పీటీసీ దారా సింగ్ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పిటిసి ధారాసింగ్

పెద్దెముల్, మేజర్ న్యూస్ (జనవరి 09)ః పెద్దేముల్ మండల స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తునట్టు పెద్దేముల్ జడ్పీటీసీ దారా సింగ్ తెలిపారు. ఈ నెల 29,30,31 తేదీలలో ఈ పోటీలను నిర్వహిస్తునట్టు తెలిపారు. మట్టిలో మాణిఖ్యాలను వెలికి తీసేందుకే ఈ పోటీలను నిర్వహిస్తునట్టు జడ్పీటీసీ తెలిపారు. కబాడీ, కోక్కో, వాలిబాల్, అథ్లెటిక్స్ లాంటి పోటీలు ఉంటాయి అని, గ్రూప్ గా జరిగే పోటీలకు విన్నర్స్, రన్నర్స్, బహుమతులు ఉంటాయి అని, మిగితా అథ్లెటిక్స్ కి ప్రథమ ధ్వతియా తృతియ బహుమతులు ఉంటాయి అని తెలిపారు. కావున మండల పరిధి లో అన్ని ఉన్నత పాఠశాల ల నుండి పెద్ద ఎత్తున క్రీడలలో పాల్గొనాలి అని, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో మహిళా అధ్యక్షురాలు శోభా రా ణి, ఎల్లారెడ్డి, నసీర్, డీ వై నర్సిములు, ఆనంద చారీ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యునికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 09)ః గత కొన్నిరోజుల క్రితం బాసుపల్లి గేట్ సమీపంలో గడ్డుల చిన్న నర్సయ్యకి రోడ్డు ప్రమాదం జరిగి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవడం జరిగింది. చికిత్స నిమిత్తం ఆసుపత్రి ఖర్చులకు సి.యం రిలీఫ్ పనీడ్ ద్వారా రూ. 1,00,000 ఎల్ ఓసిని ఎమ్మెల్యే టీ.రానీమ్మోహన్ రెడ్డి స్వయంగా బాధిత కుటుంబ సభ్యునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అనంతయ్య అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి,అశోక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రేపు నేతాజీ విద్యానికేతన్

# పాఠశాలలో ముగ్గుల పోటీలు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 9): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం దుద్యాల మండల కేంద్రంలోని నేతాజీ విద్యానికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘవేందర్‌యాదవ్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు నేతాజీ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే ఆసక్తి గల విద్యార్థులు సమయానికి హాజరు కావాలని కోరారు.

## ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధితో భరోసా

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్



సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందిస్తున్న
మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 9): ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఎంతో అండగా ఉంటుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో బొంరాస్‌పేట్ మండల పరిధిలోని ఏర్పుమళ్ల గ్రామానికి చెందిన హరీశ్‌గౌడ్‌కు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ రూ.3లక్షల చెక్కును మంగళవారం అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లప్పగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

### కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు ముదిరాజ్



క్రీడాకారులతో కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 09)ః క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయని కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు ముదిరాజ్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు, ఆర్మీజవాన్ల ఆద్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఓపెన్టూ అల్ క్రీడల్లో భాగంగా క్రికేట్ టోర్నమెంటు క్రీడకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహాభావాన్ని పెంచుతాయని తెలిపారు. యువకులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, జలీల్, చంద్రయ్య, నిర్వాహకులు గోవర్ధన్ రెడ్డి, క్రీడాకారులు, క్రీడల నిర్వాహకులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర అలంకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పులమహేష్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 09)ః దోమ మండలపరిధిలో ని దిర్సంపల్లి గ్రామానికీ చెందిన ఏస్ ఏం సీ చైర్మన్ తిరుపతి కూతురి నూతన వస్త్ర అలంకరణలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డీ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నవాజ్ రెడ్డి, దోమ సర్పంచుల సంగం అద్యక్షులు కె. రాజిరెడ్డి,మాజీ ఎంపిటిసి లక్ష్మి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య,తెరాస నాయకులు కొండారెడ్డి,అంజన్న,ఖాజా బాయ్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

### మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్.

ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 09)ః కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మైలారం వెనుక తండా వాసి,బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బానావత్ చందర్ నాయక్‌ని ఇటీవల కాలంలో పొలం వద్ద ఎద్దు పొడవడంతో,వికారాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి,ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంబడి సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు పట్లొళ్ల శ్రీకాంత్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేందర్ తదితరులు ఉన్నారు.

## పెండింగ్ చాలన్ల రాయితికి 10 చివరి తేదీ

★ సీఐ ఏ ఆంజనేయులు



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 09)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న వాహనాల చాలన్లపై రాయితీ ప్రకటించడంతో వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మోమిన్ పెట్ సీఐ ఏ అంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ చివరి అవకాశం ఉన్న దున పెండింగ్ చాలన్లు ఆఫర్ టు వీలర్ పై 80% త్రీ వీలర్స్ పై 60% ఫోర్ వీలర్ పై 60% హెవీ వెహికల్స్ 50% డిస్కౌంట్ ఉందన్నారు. మీయొక్క వాహనాలపై ఉన్నటువంటి పెండింగ్ చాలన్లను మీ సేవలో మీ ఫోన్లో ఉన్నటువంటి పేటీఎం గూగుల్ పే ఫోన్ పే మరియు ఆన్లైన్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించాలన్నారు. ఇట్టి ఆఫర్ ని సద్వినియోగం చేసు కొన్ని స్వేచ్ఛగా తిరగవచ్చు అని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 09)ః పేద కుటుంబానికి అండగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ ,దోమ మండలం బొంపల్లి గ్రామానికి చెందిన కమ్మరి రాఘవేందర్ సోమవారం రాత్రి అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించి, అన్ని విధాలుగా అండగా ఉంటామన్ని కుటుంబానికీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామా కాంగ్రెస్ పార్టీ పెద్దలు అంతిరెడ్డి, కార్యకర్తలు గుడిసె రాము,బోయిని చంద్ర శేఖర్, బాల్ రాజ్, మాల్ రెడ్డి, ఇంత్యాజ్, బసీర్ అప్పగాళ్ల రమేష్, ఉదన్ రావు పల్లి పల్లి యాదయ్య, ,సంద బీమయ్య,ముద్దం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సితారా స్టీల్ ఫ్యాక్టరీతో మానవ మనుగడకు తీవ్ర ఇబ్బందులు

- ప్రమాదాలకు నిలయంగా స్టీల్ ఫ్యాక్టరీ
- స్థానిక ప్రజలు ఆందోళన



నిరసన తెలుపుతున్న స్థానిక నాయకులు

పూడూర్, మేజర్‌న్యూస్ (జనవరి 09)ః సితారా స్టీల్ ఫ్యాక్టరీ ఫోల్యుషన్‌తో మానవ మనుగడకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రాజు, సమీల్‌లు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సోమన్‌గుర్తి పరిసర ప్రాంతంలో గల సితారా ఫ్యాక్టరీ సిబ్బంది ఇష్టనుసారంగా వ్యవహరించడంతో అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నారని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్టీల్ ఫ్యాక్టరీ నుండి సోమన్‌గుర్తి గేట్ వరకు అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఫ్యాక్టరీ నుండి వచ్చే పొల్యుషన్‌తో పచ్చని పంటలు నాషనం అవుతున్నాయని అన్నారు. ఆ కంపనీ నుండి దుర్వాసన గల పొగతో వాతావరణ వాలుష్యం ఏర్పడడంతో స్థానిక ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. చర్మవ్యాధులు వ్యాపించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫ్యాక్టరీని నిర్ణిత వేళలతో మాత్రమే నడిపించుకోవాలని సూచించారు. ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలలో కనీసం వీధి ద్వీపాలు లేక అనేక ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని మండిపతున్నారు. ప్రమాదాలు నివారణకు వీధి ద్వీపాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం యాజమాన్యంతో ఫోన్‌లో సంభాషించగా 5 రోజుల్లో వీధి ద్వీపాలు ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాతం రాంచంద్రయ్య, చిన్న నారాయణ, నర్సిములు, హల్తాఫ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

### ఎంపీడీవో వెంకట రాములు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 09): గ్రామీణ యువతి యువకులకు క్రీడలు ఎంతో అవసరమని ఎంపీడీవో వెంకట రాములు తెలిపారు. మండల పరిధిలోని గుమ్మడవెల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం జిపిఎల్ సీజన్ 4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుకూరు మండలం ఎంపీడీవో వెంకట రాములు పాల్గొన్నారు. సర్పంచ్ గౌర ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, ఉపాధ్యాయులు బాలరాజు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... గ్రామాలలో క్రీడాలు ఎంతో అవసరమని యువతను ప్రోత్సహించి ముందుకు నడిపిస్తే గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యాల వుతారని ఈ సందర్భంగా తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, స్నేహభావంతో స్వీకరించాలని తెలిపారు. ఓటమి విజయానికి నాంది అని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ... గ్రామంలో సుమారు 100 మందికి పైగా రావడం చాలా సంతోషకరం ఇలాంటి కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు గ్రామంలో మనకు ఎంతో అవసరం గ్రామ యువత క్రమశిక్షణ ముందుండి నడిపించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జీవిత మహేందర్, ఎంపీటీసీ రేఖ బాబురావు, పై మల్లేష్, పి శ్రీనివాస్, గ్రామస్తులు పి. ధనరాజ్ గౌడ్, తాళ్ల విష్ణు, గౌని యాదగిరి, తాళ్ల శివ, రాఘవేందర్, కే.రాజు, టి. కుమార్, కే. భరత్, కార్తీక్, ఎస్. శ్రీకాంత్, ఎస్. మోతిలాల్, ఎస్. సంతోష్, కే. రామ్ లాల్, మస్కు మహేష్, పి హనుమంతు, ఎస్. జంగయ్య, ఏ. జంగయ్య, పి రమేష్, యువకులు పాల్గొన్నారు.

# తాండూరులో సస్పెన్స్ హత్య

- కల కలం రేపుతున్న దుర్ఘటన
- స్థలాన్ని సందర్శించిన పోలీస్ అధికారులు



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 09)ః తాండూరు పట్టణంలోని చించోల్లి రోడ్ మార్గంలో గల రవి టెంటు హౌస్ పక్కలో పడి వున్న ఒక్క సస్పెన్స్ వ్యక్తి శవాన్ని పోలీస్‌లు మంగళవారం నాడు గుర్తించారు. హత్యగా భావిస్తున్న ఈ సంఘటనపై పోలీస్‌లు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు సంఘటన స్థలాన్ని తాండూరు డి ఎస్ పి శేఖర్ గౌడ్, సిఐ రాంబాబు, ఎస్. ఐ. అబ్దుల్ రహు పులు సందర్శించారు. ఈ వ్యక్తిమొకం, పై తన్నిన గుర్తులను పోలీస్ లు గుర్తించారు. మృతుడు వీరారెడ్డి నాగరం గ్రామం దారుర్ మండల వాసిగా గుర్తించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు డి ఎస్ పి శేఖర్ గౌడ్ పేర్కొన్నారు.



సంఘటన స్థలాన్ని సందర్శించిన పోలీసులు

# అంగన్వాడి చిన్నారులకు అండగా... హెచ్‌బిఎల్ కంపెని



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 09)ః అంగన్వాడి చిన్నారులు ఆరోగ్యంగా ఎదగడానికి హెచ్ బి ఎల్ కంపెనీ తరుపున పౌష్టికాహారం అందజేస్తున్నామని హెచ్ బి ఎల్ ప్రొడక్షన్ జనరల్ మెనెజర్ సుధాకర్ అన్నారు. బుధవారం తూంకుంట మున్సిపాలిటిలోని హకింపేట, సింగాయిపల్లి, అంతాయిపల్లి, ఉప్పర్ పల్లి గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు పౌష్టికాహారం అందించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నారులకు కథలు, పాటలు చూడటానికి ఎల్డి వీడియోలను అందజేశారు. పౌష్టికాహారంలో బాగంగా ప్రతిరోజు పాలు, చిక్కిళ్లు, అరటిపండ్లు,అవసరమైన సామగ్రి పలకలు, ప్రెషర్ కుక్కర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాండు, ఐసిడిఎఎస్ డైరక్టర్ కృష్ణారెడ్డి, సిడిపివో ఉదయశ్రీ, సూపరవైజర్ పద్మ, సిఎస్ఆర్ అసోషియేటర్ విజయలక్ష్మి, సిఎస్ఆర్ కో- ఆర్డినేటర్లు కృష్ణంరాజు, కల్పన, చిన్నారులు పాల్గొన్నారు.



# జిల్లాలో 25 మంది హెడ్ కానిస్టేబుల్‌ల బదిలీలు

- జిల్లా ఎస్‌పి ఎన్. కోటి రెడ్డి



కౌన్సిలింగ్ ఇస్తున్న జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 09)ః పోలీస్ కాన్స్టేబుల్ నుండి హెడ్ కాన్స్టేబుల్ లుగా పదోన్నతి పొందిన 25 మంది హెడ్ కాన్స్టేబుల్ లకు కౌన్సిలింగ్ ఏర్పాటుతో జిల్లా ఎస్‌పి ఎన్. కోటిరెడ్డి బదిలీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెడ్ కానిస్టేబుల్ అధికారులకు సీనియరిటీ లిస్ట్ ప్రకారం బదిలీ చేసినట్లు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ అధికారులు విధినిర్వహణ, క్రమశిక్షణ, నీట్ టర్న్ అవుట్ లలో ఆదర్శంగా ఉండి, పోలీస్ స్టేషన్ కు వచ్చే పిర్యాదు దారులకు న్యాయం అందేవిధంగా తమ కర్తవ్యన్ని నిర్వర్తించాలన్నారు. ప్రజలకు, పిర్యాదుదారులకు పోలీస్ అధికారులకు అనుసంధానంగా ఉండాలని, పోలీస్ స్టేషన్ నిర్వహించే ప్రతి యొక్క వర్టికల్ పట్ల అవగాహనా కల్గి ఉండాలన్నారు. బదిలీ పైన ఇతర పోలీస్ స్టేషన్ వెళ్తే అక్కడి పరిస్థితులను వెంటనే గ్రహించి విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు యు. రవీందర్ రెడ్డి, ఎఓ జోతిర్మనీ, డిఎస్‌పి ఇన్స్పెక్టర్, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దర్గా ఉత్సవాలు



ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

మహేశ్వరం ,మేజర్ న్యూస్ (జనవరి 9): తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాలలో దర్గా ఉర్సు ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు హైదరాబాద్ మహబూబ్నగర్ జిల్లా నుండి పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతబస్తీ నుండి వచ్చిన ఖాకారులు ఖావలి నిర్వహించారు. కార్యక్రమంలో హఫీజ్ ఖాజీ మహమ్మద్,, అజ్మతుల్లా ఖాద్రి, షేక్ బాప్తిమార్ ఖాద్రి, షేక్ నవాజ్ ఖాద్రి, సుఫలక్ మహ్మద్, రంగారెడ్డి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎం ఏ సమీర్, సాబీర్ హుస్సేనీ, రహీదు, ఆరిఫ్, సులేమాన్, హాఫిజ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పహాడి షరీఫ్ పోలీసులు

### కానిస్టేబుల్ భార్యకు 1,70,000 ఆర్థిక సాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి09):పోలీసులు ప్రజలకు సేవ చేయడమే కాదు తమ సిబ్బందికి కూడా అండగా ఉంటామని నిరూపించారు పహాడీ షరీఫ్ పోలీసులు. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ (సదానందం) గత నెలలో అనారోగ్యంతో మృతి చెందాడు.పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది కలిసి మంగళవారం కానిస్టేబుల్ భార్యకు 1లక్ష 70 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## రుషిల్ డెకర్కు భారత ప్రభుత్వం నుండి 3 స్టార్ ఎక్స్పోర్ట్ హౌస్ సర్టిఫికేషన్ లభించింది

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : లామినేట్ మరియు ఎమ్డిఎఫ్ ప్యానెల్ బోర్డులలో ప్రముఖ కంపెనీ అయిన రుషిల్డెకోర్, అంతర్జాతీయ వాణిజ్య రంగంలో గణనీయమైన విజయాన్ని సూచిస్తూ తాము 3 స్టార్ ఎక్స్పోర్ట్ హౌస్ సర్టిఫికేషన్ను పొందినట్లు ప్రకటించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ (భారత ప్రభుత్వం) నుండి ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వినూత్న డిజైన్తో నాణ్యతను కొనసాగించడంలో రుషీల్ డెకర్ యొక్క తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం. 3 స్టార్ ఎక్స్పోర్ట్ హౌస్ సర్టిఫికేషన్ అనేది రుషీల్ డెకర్కు అపారమైన గర్వం మరియు ధృవీకరణ. ఇది ప్రపంచ మార్కెట్కు అత్యధిక నాణ్యత కలిగిన ఉత్పత్తులను అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ గుర్తింపు మా విశ్వసనీయతను పెంచడమే కాకుండా విస్తరించిన క్షితిజాలకు మార్గం సుగమం చేస్తుంది. మరియు స్థిరమైన వృద్ధి అని రుషీల్ డెకర్ లిమిటెడ్ డైరెక్టర్ రుషీల్ ఠక్కర్ అన్నారు. మిస్టర్ ఠక్కర్ ఇంకా మాట్లాడుతూ, 3 స్టార్ ఎగుమతి గృహాల ధృవీకరణ పొందడానికి, మేము రూ. 250 కోట్ల ఎగుమతి లక్ష్యాన్ని సాధించాము. మేము ఇప్పుడు రాబోయే నాలుగు సంవత్సరాల వ్యవధిలో రూ. 500 కోట్ల ఎగుమతి మార్కును సాధించాలని మరియు 4 స్టార్ ఎక్స్పోర్ట్ హౌస్ హోదాను పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. . ప్రస్తుతం కంపెనీ ఆదాయంలో 26 శాతానికి పైగా ఎగుమతి ద్వారా వస్తుంది. మేము ప్రస్తుతం ప్రపంచవ్యాప్తం గా 51 కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతి చేస్తున్నాము. 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో, రుషీల్ డెకర్ అసాధారణమైన ఎగుమతి పనితీరును ప్రదర్శించింది, 116.89 కోట్ల ఆదాయాలను సాధించడం ద్వారా అంచనాలను అధిగమించింది. ఈ అత్యద్భుతమైన విజయం దాని పొట్టితనాన్ని 3 స్టార్ ఎక్స్పోర్ట్ హౌస్ స్థితికి పెంచడంలో కీలక పాత్ర పోషించింది. రుషీల్ డెకర్ యొక్క వేగవంతమైన వృద్ధి మరియు అంతర్జాతీయ వాణిజ్యం పట్ల నిబద్ధత - ఈ అద్భుతమైన పురోగతికి దారితీసింది.

### మల్కాజిగిరి డిసిపి పద్మజాను అభినందించిన బిఆర్ఎస్ శ్రేణుల

కాప్రా,మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన పి.వి పద్మజాను మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు అభినందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు బండారి నీలం రెడ్డి, పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, రాజేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఆమెను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శ్రీనివాస కళ్యాణం చిత్రపటాన్ని ఆమెకు బహుకరించారు. గతంలో మల్కాజిగిరి డిఎస్ పి గా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని రామారావు అన్నారు. తిరిగి రాచకొండ కమిషనరేట్ లో డీసీపీగా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. డిసిపి గా మరింత సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

సైనిక్ పూరి లోని పార్టీ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మంగళవారం కొమురవెల్లి దేవస్థానం పాలక మండలి నూతన చైర్మన్ పర్వటకం లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు బండారి నీలంరెడ్డి పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, మహేష్ గౌడ్,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పురం కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పురం కాలనీలో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మంగళవారం కాలనీలో పర్యటించారు. కాలనీలోని ప్రధాన సమస్యలైన డ్రైనేజీ, రోడ్లు, త్రీఫేస్ కరెంట్, వీధి దీపాలు, కరెంటు స్థంభాలు, రోడ్డుకు ఇబ్బంది కరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కాలనీ వాసులు కార్పోరేటర్కు వివరించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీలోని ప్రతి సమస్యను దశల వారిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సాధ్యమైనంత తొందరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎమ్సి ఏఈ రాకేష్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ రణధీర్, వాటర్ వర్క్స్ మేనేజర్ రవీందర్రెడ్డి, హార్టికల్చర్ సూపర్వైజర్ రాజేష్, చైతన్యనగర్ కాలనీ మాజీ అద్యక్షులు భూపాల్రెడ్డి, బిజెపి చేనేత మోర్చా కన్వీనర్ రఘురామ్నేత, బిజెపి డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్రావు, నాయకులు శ్రావణ్రెడ్డి, కాలనీ గౌరవాధ్యక్షులు జ్ఞానేశ్వర్గౌడ్, అధ్యక్షులు శ్రీధర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి విఠల్రెడ్డి, సికిందర్రెడ్డి, కోశాధికారి అంజయ్యగౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, సలహాదారులు విష్ణువర్ధన్రెడ్డి, ప్రభాకర్రెడ్డి, కార్యవర్గ సభ్యులు సుహాసిని, దీప, రాజేందర్, లక్ష్మినారాయణ, చలపతిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు,.

## కార్వాన్లో పారిశుద్య సమస్యలపై అదనపు కమీషనర్ ఉపేంద్రనుకల్సిన ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కార్వాన్ నియోజకవర్గలో నెలకున్న పారిశుధ్య సమస్యలపై కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్ ప్రత్యేకంగా బల్దియా అదనపు కమీషనర్ ఉపేంద్రతోకల్సి చర్చించారు. అందుకు అదనపు కమీషనర్ ఉపేంద్ర త్వరలో తాను కార్వాన్ నియోజకవర్గంలో పర్యటించి, పారిశుధ్య సమస్యలను పూర్తిగా అధ్యాయనం చేస్తానని తగిన హామీ ఇచ్చారు.

### స్వామి వివేకానంద యువజన సంఘం నూతన క్యాలండర్ను ఆవిష్కరించిన ఏ.ఐ.సి.సి.ప్రధాన కార్యదర్శి దీపా దాస్ మున్షీ

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్ర స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు బద్దం సతీష్గౌడ్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలండర్ను మంగళవారం గాంధీభవన్లో ఏ.ఐ.సి.సి.ప్రధాన కార్యదర్శి దీపా దాస్ మున్షీ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జీ,టి.పి.సి.సి.వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్కుమార్గౌడ్ల సమక్షంలో నూతన సంవత్సర క్యాలండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి.అధికార ప్రతినిధి రాంశెట్టి నరేందర్,సంఘం ప్రతినిధులు బద్దం సతీష్గౌడ్,సీనియర్ నేతలు నరేందర్,ఆశోక్,సంజయ్,హరి,శంకర్,చందుగౌడ్,సతీష్తోపాటు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్దం సతీష్గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏటా స్వామి వివేకానంద సంఘం ఆధ్వర్యంలో పలు సామాజీక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,గోషామహల్ నియోజకవర్గంలో సంఘం తరపున ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి,స్థానికుల్లో చెరగనిముద్రను తమ సంఘం సంపాదించుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ సంఘం తరపున పలు సేవా కార్యక్రమాలతోపాటు,బస్తీ సమస్యల పరిష్కారానికి తమవంతు పూర్తి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## కరోనా కదలికల్ని అక్షరీకరించిన 'సుతారపు'

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః సుతారపు వెంకట నారాయణ (వారాసిగూడ) రచించిన కరోనా కదలికలు - కవితాసంపుటిలో 100 కవితలు ఉన్నాయి. కరోనాలో మౌనమే ఆయుధమని పేర్కొన్నాడు ఈ కవి(పే19). కడుపుతీపికోసం వలస నడకలు అని ఆయన పేర్కొ న్నారు. (పే29). బహుళ జనులకు బంధీఖానా చేసిన కరోనాను అక్షరీకరించాడు కవి(పే39). దయ్యానికన్నా దయ లేనిది. దారికాచి దాడి చేస్తున్నదని కవి సుతారపుపేర్కొన్నారు(పే48). చైనాలో పుట్టిన కరోనా సామ్రాజ్యవాదులకు మించి అన్నిదేశాలను చుట్టిదాడి చేస్తున్న కరోనాను మానవత చూపమని యోచించమని కవి ప్రార్థించాడు(పే58). చిత్రాంగి,మాయలాడి,ప్రాణాంతకి,నవ్య,రాక్షసి ..అని కవి కరోనాను వర్ణించాడు(పే69). కానరాని క్రిమి ఏదో కసిచేష్టలతో కరోనారూపంలో ఖంగుతినిపిస్తుంది(పే. 79)అని వెంకటనారాయణ పేర్కొన్నారు. టక్కు టమారాలతో టెక్కులు కొడుతూ టీనేజీ వాళ్ళను కూడా టేకిట్ఈజీచేస్తున్నావే కరోనా-అని కవి ఆందోళన చెందుతున్నాడు. సహపంక్తి భోజనాలూసమావేశాల ఆర్భాటాలూ సామూహిక నడకలూ సక్కగా కట్టడి చేసావు కరోనా-అని కవి ఆవేదన చెందుతున్నాడు(పే98). గో బ్యాక్ కరోనా అని కవి కరోనా-కవి కరోనా లేని లోకాన్ని ఆశిస్తున్నాడు. (పే118).. ఇలా సుతారపు వెంకటనారాయణ తాజా కవిత్వం కరోనాకదలికలు మనల్నికరోనా కాలాన్ని గుర్తుచేస్తుంది!

### ఉస్మానియా ఆసుపత్రిలో ఫారీన్ బాడీ శస్త్ర చికిత్సను నిర్వహించిన గ్యాస్ట్రోఏంటారాలజీ వైద్య నిపుణులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రి వైద్య నిపుణులు మరోసారి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి వైద్య రంగంలో సరికొత్త రికార్డును సృష్టించారు. 21ఏళ్ళ మహ్మద్ సోహెల్ అనే ఖైదీ సోమవారం వైద్య చికిత్సకోసం జైలు సిబ్బంది ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు. ఈ ఖైదీ ఫారీన్ బాడీతో బాధపడుతున్నాడు. ఇతన్ని ఉస్మానియా 7వజనరల్ సర్జరీ డిపార్టుమెంట్ ప్రొ.డా. బి.రమేష్ కుమార్ఆధ్వర్యంలో శస్త్ర చికిత్సను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు గ్యాస్ట్రోఏంటోరాలజీ డిపార్టుమెంట్ వారు ఖైదీ శరీరంలో పేరుకుపోయిన ఫారీన్ బాడీని తొలగించడంతో ఆపరేషన్ తర్వాత ఖైదీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ తెలిపారు. ఖైదీకి ఫారీన్ బాడిని తొలగించడంలో గ్యాస్ట్రోఏంటారాలాజీ డిపార్టు మెంట్, జనరల్ సర్జరీ వైద్య నిపుణులు,వైద్య సిబ్బంది ఎంతో కృషి చేసినందుకు వారం దరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా.బి. నాగేందర్ చెప్పారు.

రాధిక రచనలపై సమీక్షః వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో మంగిపూడి రాధిక రచనలపై సమీక్షాప్రసంగ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్,డా.జే.చెన్నయ్య, వంశీరామరాజు, ఆచార్య టి.గౌరీశంకర్, డా.వడ్డేపల్లి కృష్ణ, డా.శంకరనారాయణ, డా.తిరునగరి దేవకీదేవి, డా.కేతవరపురాజ్యలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డా.తెన్నేటిసుధాదేవి, శైలజ సుంకరపల్లిలు సభను సమన్వయం చేసారు.
-ముషీరాబాద్,మేజర్న్యూస్

## వాహనదారులుత్వరపడండి నేటితో ముగుస్తున్న చాలన్ల డిస్కౌంట్, సి.ఐ.ఎ ఆంజనేయులు

మర్పల్లి మేజర్న్యూస్ (జనవరి09)రాష్ట్ర ప్రభూత్వం ప్రకటించిన వాహనదారుల పైఉన్నచాలన్ల డిస్కౌంట్ నేటితో ముగుస్తుందనీ చాలన్లు గల వాహనదారులు త్వరపడితమతమ వాహనాలపై గల ఫైన్లను అతి తక్కువ లో చెలించి తము ఇక ముందుఇబ్బందులకు గురికాకుండా వాహనాలను నడుపుకోవచ్చునని మోమిన్పట్ సి.ఐ ఎ.ఆంజనేయులు ఓ ప్రటనలోతెలిపారు. ఆఫరలుటూ వీలర్పై80శాతం, త్రీవీలర్పై90శాతం,ఫోర్వీలర్పై 60శాతం,హెవీవేయికిల్లై 50శాతం రాష్ట్రప్రభూత్వం రాయితి ప్రకటిన చేసిందనీ వాహనదారులు ఈ సదవకాశాన్ని సద్వినియేగం చేసుకోవాలనీ సి.ఐ.ఎ.ఆంజనేయులు, మర్పల్లి, యస్.ఐ శ్రీధర్రెడ్డిలు ఓప్రటనలో పేర్కోన్నారు. మీసేవలో కానిఫోన్లో పేటేం ద్వారాకాని చాలన్లు చెలించ వచ్చుననీ వారు తెలిపారు. ఒక వేళ చాలన్లుకట్టని వారు రొడ్డులపై వాహనాలు నడుపుతే కటిన చర్యలుతీసుకోబడుతాయని వారుతెలిపారు.

## నేడు వికారాబాద్ కలెక్టరేట్ ముందు దళిత బంధు లబ్ధిదారులతో ధర్నా

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ ( జనవరి 9): దళిత బంధుకు ఎంపికైన లబ్ధిదారులతో కలిసి బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టనున్నట్లు దళిత బంధు సాధన సమితి జిల్లా కన్వీనర్ ఎరన్పల్లి శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద దళితుల కోసం ప్రవేశపెట్టిన దళిత బంధును ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే విధంగా కొనసాగించాలని, దళిత బంధుకు ఎంపికైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని అన్నీ నియోజకవర్గాల, మండలాల దళిత బంధు లబ్ధిదారులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

## లబ్ధిదారునికి ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 09)ః పరిధిలోని జెక్కేపల్లి గ్రామనికి చెందిన లబ్ధిదారుడు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి తెలిపారు. మంగళవారంహైదరాబాద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధ పడుతూ నిమ్స్ ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధి చికిత్స పొందుతున్న జెక్కేపల్లి గ్రామనికి చెందిన రాంచంద్రప్ప సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైనరూ. 2,50,000లక్షల విలువగల ఎల్ఓసీ ఆయన బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి నూతన శుభాకాంక్షలు

### జుంటుపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయ బృందం



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 09)ః మంగళవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపిన జుంటుపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయ బృందం. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ యాలాల మండల్ అసోసియేట్ అధ్యక్షులు పరమేష్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు జిలానీ జుంటుపల్లి ఉపాధ్యాయులు మల్లప్ప ముదిరాజ్,యం వెంకట్ రామ్ రెడ్డి,చాకలి రాములు,శాంత కుమార్,సద్దాం తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి



- సభ్యులందరూ గౌరవప్రదంగా నడుచుకోవాలి
- ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రికి కృషి చేస్తా
- డి 82 భూ నిర్వాసితులకు త్వరలో పరిహారం అందజేస్తాం
- ఎంపీ రాములు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 9 ) అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలానికి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యుడు రాములు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. , మంగళవారం .ఎంపీపీ అనిత విజయ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పోతుగంటి రాములు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. సభ ప్రారంభం ముందు ఎజెండా అంశాలు అధికారులు చదివి సభ్యులకు వివరిస్తుండగా ఎంపిటిసి కుమార్, సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్ లు ఇద్దరూ ఒకే సమస్యపై వాగ్వివాదం చేసుకున్నారు. సర్పంచ్ శ్రీను మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రైతులకు నష్టపరిహారం ఇప్పించకపోగా ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృూఎష్టికి తీసుకెళ్లి కొంతమేర రైతులకు నష్టపరిహారం ఇప్పించారన్నారు. అధికారంలో ఉన్న ఎమ్మెల్యే రైతుల గురించి పట్టించుకో లేదని అన్నారు. దీంతో పోలేపల్లి ఎంపీటీసీ కుమార్ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్సీగా ఉన్న నారాయణరెడ్డి రైతులకు పూర్తిగా నష్టపరిహారం ఎందుకు ఇప్పించలేదని సభలో ప్రశ్నించారు.. దీంతో ఇద్దరి మధ్య మండల సమావేశంలో తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇంతలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో కొంతమంది రైతులు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ 82 కాల్వ కింద భూములు కోల్పోయిన రైతులకు కొంతమేర నష్టపరిహారం చెల్లించామని ఈ విషయమై మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ లో భూములు కోల్పోయిన రైతుల రాష్ట్ర పరిహారం గురించి చర్చించడం జరిగిందని త్వరలోనే మిగతా వారికి నష్టపరిహారం అందిస్తానన్నారు. అప్పట్లో కొంతమేర నష్టపరిహారం అందివ్వగా ప్రస్తుతం రూ. 16 కోట్లు మెర నష్టపరిహారం రావాల్సి ఉందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్ పోస్టులు లేనందున పాఠశాలలు అపరిశుభ్రంగా మారుతున్నాయని విద్యార్థినిలు విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారని సభ దృూఎష్టికి పలువురు సర్పంచులు ఎంపిటిసిలు తీసుకొచ్చారు. ప్రభుత్వం గ్రామపంచాయతీల ద్వారా స్వీపర్ లను పాఠశాలలో నియమించుకొని శుభ్రపరచుకోవాలని చెబుతుందని జిపి లలో నిధులు లేకపోవడంతో సర్పంచులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సభ దృూఎష్టికి తీసుకొచ్చారు. సదరన్ సర్టిఫికెట్ కోసం ప్రభుత్వం స్లాట్లు బుకింగ్ చేస్తుండగా అది ఓపెన్ కాకపోవడంతో మూగ, చెవిటి, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని సర్పంచ్ లు సభ దృూఎష్టికి తెచ్చారు. ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. పోలేపల్లి ఎంపీటీసీ కుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా ఇచ్చే రుణాలలో సిసి, బుక్ కీపర్ లు డబ్బులు వసూలు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని సభలో ఆరోపించారు. దీనికి ఐకెపి ఎపిఎం వెంకట్ రెడ్డి సమాధానం ఇస్తూ అలా ఎవరైనా చేస్తే తనకు ఫిర్యాదు చేయాలని వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా తీసుకున్న డబ్బును మహిళా సంఘాలకు ఇప్పిస్తామని చెప్పారు. అదేవిధంగా పోలేపల్లి – సింగంపల్లి, పోలేపల్లి – మంగలి కుంట తండాకు రోడ్డు నిర్మాణం కోసం టెండర్ పిలిచిన కాంట్రాక్టర్ పనులు ప్రారంభించడం లేదని ఆరోపించారు. వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. మండల సమావేశంలో పలు ఎజెండా అంశాలు అధికారులు చదివి వినిపించారు . అనంతరం ఎంపీ రాములు, ఎమ్మెల్యే నారాయణరెడ్డి లు మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలానికి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రజా ప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశాల్లో అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తూ వాటిని పరిష్కరించే దిశగా కృూఎషి చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. త్వరలోనే కేఎల్ఐడి 82 కాలువ రైతులకు మిగతా నష్టపరిహారం అందే విధంగా చూస్తామన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకలు పెంచేందుకు కృూఎషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఫారుక్ హుస్సేన్, తహసిల్దార్ లలిత, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా. ఎస్సై బాలరాం నాయక్, సూపర్డెంట రమేష్ .వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పిటిసి రవితేజకు వికారాబాద్ జడ్పి చైర్మన్ పరామర్శ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 09): మాడ్గుల మండల మాజీ జడ్‌పిటిసి, రైతుసమన్వయసమితి మండల అధ్యక్షులు పగడాల రవితేజ గతకొంత కాలంగా హృద్రోగ సమస్యతో బాదపడుతూ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇర్విన్‌లోని స్వగృహంలో విశ్రాంతి పొందుతున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సతీమణి, వికారాబాద్ జిల్లాపరిషత్ చైర్మన్ పట్నం సునితామహేందర్‌రెడ్డి మంగళవారం ఇర్విన్ గ్రామానికి చేరుకొని మాజీ జడ్‌పిటిసి రవితేజను పరామర్శించి ఆరోగ్యస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, అండగా తామున్నామని ఆమె మాజీ జడ్‌పిటిసికి భరోసా ఇచ్చారు. జడ్‌పి చైర్మన్ వెంట బిఆర్‌ఎస్ నాయకులు పబ్బు యాదయ్యగౌడ్, బిఆర్‌ఎస్ యువజన విభాగం మాడ్గుల అధ్యక్షులు గౌని వెంకటేష్‌గౌడ్, మాజీ జడ్‌పిటిసి కుటుంబీకులు ఉన్నారు.

## వృద్దురాలి మెడలో రెండు తులాల బంగారం, నగదు అపహరణ

★ ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 09) : ఓ వృద్దురాలి మెడలో నుంచి రెండు తులాల బంగారం, రూ.5వేలు నగదును గుర్తు తెలియని వ్యక్తి అపహరించిన సంఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి పేట గ్రామానికి చెందిన కొవ్వూరు లక్ష్మీ (74) రెండు నెలలుగా నగరంలోని మీర్‌పేట్ లో ఉంటున్న తన చిన్న కూతురు దగ్గరే ఉంటుంది. ఈ నెల 7న పెన్షన్ డబ్బులు తీసుకోని తన స్వగ్రామం నుండి తిరిగి వస్తుండగా అదే రోజు సాయంత్రం ఎంజీబీఎస్ బస్టాండ్‌లో బస్ దిగిన వెంటనే, అక్కడే ఉన్న ఒక ఆటో డ్రైవర్‌ని పిలిచి మీర్‌పేట్ పోవాలని అడగగా అతను రూ.200 అడిగాడు. అందుకు వృద్దురాలు ఒప్పుకొని ఆటో ఎక్కి అక్కడి నుండి బయలుదేరింది. ఆటో డ్రైవర్ గుర్తు తెలియని ప్రదేశానికి తీసుకెళ్లి వృద్దురాలి మెడలో ఉన్న రెండు తులాల బంగారు పుస్తెలతాడు, రూ. 5వేలు నగదు, ఒక సెల్‌ఫోన్ ఆమె దగ్గరి నుండి అపహరించుకొని పారిపోయాడు. వృద్దురాలు బస్ ఎక్కి రంగాపూర్ గ్రామంలో దిగిన వృద్దురాలు ఆ తర్వాత మంచాల పోలీస్ స్టేషన్ కు చేరుకొని పిర్యాదు చేసింది. అనంతరం పోలీసులు వృద్దురాలిని మీర్‌పేట్ లోని తన కూతురు ఇంటికి క్షేమంగా చేర్చారు. బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# విద్యార్థులకు పరిశోధనాత్మక విద్య అవసరం : జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితహరినాథ్ రెడ్డి







ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 9): విద్యార్థులకు పరిశోధనాత్మక విద్య అవసరమని జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితహరినాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో గురుకుల విద్యాపీట్ లో జిల్లా,రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో 51వ జిల్లా స్థాయి సైన్స్ మ్యాథమెటిక్స్ వివరణ ప్రదర్శనను జిల్లా చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి, ఉపాధ్యా ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, స్థానిక ఎంఎల్ఏ మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై బాలల సైన్స్,వైజ్ఞానిక పండుగను ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా చైర్ పర్సన్ అనితహరినాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించి, సృూఎజనాత్మక నైపుణ్యత వెలికి తీయడం ఉపాధ్యాయులు కృూఎషి చేయడం అభినందనీయమని కొనియాడారు. సమాజంలో మూఢనమ్మకాలకు లోనవుతున్న ప్రజలకు సైన్స్ పరిజ్ఞానం ఎంతో దోహదపడుతుందని సూచించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాల చదువుతోపాటు ప్రాక్టికల్ కూడా ముఖ్యమన్నారు. విద్యార్థులను చెడు వ్యసనాలకు, సెల్ఫోన్ వాడకానికి దూరంగా పెట్టడంలో తల్లిదండ్రులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాల్లో విద్యా వైద్య రంగాలు అభివృూఎద్ధి చెందడానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ సభ్యులు ఏవిఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యార్థులకు కూడా మౌలిక సదుపాయాలు కరువై దుర్భరమైన జీవితం గడుపుతున్నారని సూచించారు. ఎమ్మెల్సీ కోటా క్రింద మంజూరైన ప్రభుత్వ నిధులను వైద్య విద్యారంగం అభివృూఎద్ధికి కృూఎషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృూఎషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులను పట్టిపీడిస్తున్న 317 జీవోను రాష్ట్ర ముఖ్యమంత్రి దృూఎష్టికి తీసుకువెళ్లి ఉపాధ్యాయుల సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో జిల్లాస్థాయి సైన్స్ విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమని విద్యార్థులు ప్రజాప్రతినిధులకు, జిల్లాస్థాయి అధికారులకు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎంపీపీ కృూఎపేష్, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, జడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్,గురుకుల విద్యాపీట్ ప్రిన్సిపాల్ డి శ్రీనివాస్ రావ్, డీఈవో సుశీందర్ రావ్, జిల్లా సైన్స్ అధికారి వై శ్రీనివాసరావు, డిసిఈబి కార్యదర్శి రాంచంద్రరెడ్డి, మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి, కిష్టయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



